www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం
30 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# సైన్యం చేతికే ట్రిగ్గర్!

ప్రధాని నరేంద్రమోదీ

- గంటన్నరకు పైగా సీడీఎస్ సమావేశం
- టెర్రరిస్టులపై ఊహకందని రీతిలో చర్యలు
- ఇప్పటికే బ్లూ ప్రింట్ రెడీ?

- భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ
- ఉగ్రవాద అణిచివేతే దేశ సంకల్పం



కలంజ్యోతి, న్యూఢిల్లీ :
ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. భారత సాయుధ దళాల సామర్థ్యాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఇటీవల ఉగ్రదాడిపై ప్రతిస్పందించే విషయంలో.. అనుసరించాల్సిన పద్ధతులు, లక్ష్యాలు, సమయాన్ని నిర్ణయించే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ భేటీ సాగింది. హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించగా.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్, చీఫ్ ఆఫ్

మిగతా 2లో

### వరుస భేటీలు..

మరో వైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ (సీసీఎస్) బుధవారం మరోసారి సమావేశం కానున్నది. వారం రోజుల వ్యవధిలో భేటీ కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీలు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## అందాల పోటీలకు ఏర్పాట్లు చేయండి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సమీక్ష

3లో


## తాగునీరు అందించండి

- మేడ్చల్ కమిషనర్ కు శ్రీకాలనీ వాసులవినతి
- బోరుబావులు ఎండిపోవడంతో అల్లాడుతున్న 200పైగా కుటుంబాలు
- రూ.8500 కట్టాలంటూ అధికారుల ఒత్తిడి
- లేదంటే నీటి సరఫరా నిలిపేస్తామని హెచ్చరిక



4లో

## అయోధ్య రామాలయ శిఖరంపై ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



4లో



## వరిధాన్యం కొనుగోలు
# కేంద్రం ప్రారంభం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని శివంపేట గ్రామంలో రైతులు అడగగానే ప్రత్యేకంగా రెండవ సెంటర్ ని రైతుల కోరిక మేరకు మంగళవారం ప్రారంభించినట్లు టీఎస్సీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలకు ప్రజా ప్రభుత్వం ద్వారా సన్నవడ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.2008 మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. కొనుగోలు సెంటర్లలోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మండల సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, శ్రీను, మహేందర్, లక్ష్మీనర్సయ్య, పవన్, సాయి, రైతులు, సీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేత

**కలంజ్యోతి, నర్సాపూర్ :** శివంపేట్ మండలంలోని నల్లవల్లి గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తాను ఎల్లప్పుడూ తనవంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తన దృష్టికి తెస్తే తానుకు తోచిన సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సైన్యం చేతికే టార్గెట్!



మొదటిపేజీ తరువాయి

డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠీ, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), ఇండోటిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్స్ పాల్గొన్నారు.

### ఊహకందని రీతిలో..


ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలోకి తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యుద్ధానికి సంబంధించిన బాధ్యత సైన్యానికే అప్పగిస్తున్నామని, వారే నిర్ణయం తీసుకోవాలని వారికి సూచించారు. వారి శక్తి సామర్థ్యాలపై బలమైన నమ్మం ఉందని తెలిపారు.

### బ్లూ ప్రింట్ రెడీ

కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో బలగాలు దాడులు చేయాల్సిన ప్రాంతాలు, టార్గెట్లు వంటి అంశాలతో బ్లూ ప్రింట్ సిద్ధం చేసినట్టు సమాచారం. వీటిపై నేడు నిర్వహించనున్న రెండో సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశాల్లో బ్లూ ప్రింట్ కు సంబంధించిన చర్చలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాల సమచారం. దానికి సీసీఎస్, సీసీఈఏ, సీసీపే ఆమోదం పొందాల్సి ఉన్నది. ప్రధాని మోదీ మంగళవారం చేసిన వ్యాఖ్యలతో దానికి ఆమోద ముద్ర పడినట్టేనని సైనికాధికారులు చెబుతున్నారు. సమయం, సందర్భం సైన్యమే నిర్ణయించుకోవాలని చెప్పారని వారు స్పష్టం చేస్తున్నారు. మోదీ మాట్లాడుతూ.. సైన్యమే తన నిర్ణయాన్ని వెల్లడించాలని, తమ నిర్ణయం అయిపోయిందని సమావేశం వ్యాఖ్యానించినట్టు సమాచారం.


# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్




**కలంజ్యోతి, నిర్మల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తుందని, అభివృద్ధి సైతం శరవేగంగా జరుగుతోందని పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్ లు అన్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని వారు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్ లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇన్నాళ్లు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఫ్రీ కరెంట్, రూ.500 కే గ్యాస్, 50 వేల ఉద్యోగ నియామకాలతో పాటు కాంగ్రెస్ చేసిన కార్యక్రమాల ఘనతను ఇంటింటికీ ప్రతి కార్యకర్త తీసుకువెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా ముందుకెళుతుందన్నారు అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్, రేఖానాయక్, వివిధ మార్కెట్ కమిటీల అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితరులున్నారు.

కలంజ్యోతి 3
బుధవారం 30.04.2025 General News



# అందాల పోటీలకు ఏర్పాట్లు చేయండి

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సమీక్ష



**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా.. వచ్చే నెల పదో తేది నుంచి జరగనున్న మిస్ వరల్డ్ 2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుంచి ఎంతో మంది అందాల తారలు ఈ పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందాల పోటీకి సంబంధించి చేసిన, చేస్తున్న ఏర్పాట్ల వివరాలను సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో చారిత్రక కట్టడాలు, పర్యటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పోటీలు నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు.

# ఉగ్రదాడి మృతులకు నివాళి



**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** జమ్ముకశ్మీర్ లోని పహాల్గామ్ లో ఇటీవలే జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన లిబర్టీలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్లు, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పుర పాలక సంఘం కార్యాలయంలో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణంలో పారిశుధ్యం,తడి పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నివారణ పై ఆర్ పి లు,వార్డు ఆఫీసర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనీ డబల్ బెడ్ రూం కాలనీలో మౌలిక సదుపాయాలు కరెంట్ నీళ్ళు డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయని , లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల లో ఉండే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా పట్టణం, వార్డు లలో మొక్కల సంరక్షణ, నీరు అందించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనుల విషయంలో ఆలస్యానికి గల కారణంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, నాగేశ్వర్ రావు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కొండగట్టు సందడి

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీతో సందడిగా మారింది. వేసవి సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు ప్రాంగణము, కల్యాణ కట్ట పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి ఉదయం అభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. పలువురు భక్తులు తామెత్తు బంగారం (బెల్లం) స్వామివారికి సమర్పించి తీర్చుకున్నారు. సుమారు 25 వేల మందికి పైగా స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# ఊరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని తాటిపల్లికి చెందిన కట్ల రవీందర్ (42) తాటిపల్లి శివారులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. రవీందర్ రెడ్డి కొన్ని సంవత్సరాల నుండి గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు . మంగళవారం ఉదయం ఇంటిలో నుంచి బయటకు వెళ్లి కుటుంబీకులకు ఫోను చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపి ఉరేసుకున్నాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## భూ వివాదాల పరిష్కారానికి
# భూభారతి దోహదం
### కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం పలు గ్రామాల్లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 1నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూ ధార్ నంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్ బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని భూభారతి పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినపుడే గ్రామ లెక్కల్లో మార్పులు ఆన్ లైన్ లో నమోదు కానున్నాయని వివరించారు. ఈ చట్టం అమలుతో వారసత్వ భూముల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




# తాగునీరు అందించండి

- మేడ్చల్ కమిషనర్ కు శ్రీకాలనీ వాసులవినతి
- బోరుబావులు ఎండిపోవడంతో అల్లాడుతున్న 200పైగా కుటుంబాలు
- రూ.8500 కట్టాలంటూ అధికారుల ఒత్తిడి
- లేదంటే నీటి సరఫరా నిలిపేస్తామని హెచ్చరిక

**కలంజ్యోతి, మేడ్చల్ :**
బోరు బావులు ఎండిపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే తాగునీటిని అందించాలని మేడ్చల్ లోని శ్రీకాలనీ చెందిన వాసులు కోరారు. మాజీ కౌన్సెలర్ జంగా హరికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణయాదవ్ మాట్లాడారు. నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బోరు బావులు ఎండిపోవడంతో 200పైగా కుటుంబాలు తాగునీటి ఇక్కట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతుంటే.. అధికారులు కూడా భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో కుటుంబం తాగునీటి సరఫరాకు ఆన్ లైన్ లో రూ.8500 చెల్లించాలని చెబుతున్నారని తెలిపారు. లేదంటే తాగునీటి సరఫరాను శాశ్వతంగా నిలిపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఎన్ జేఆర్ , కేఎల్ ఆర్ ఫేజ్ -2లో ఇంటింటికీ ఇప్పటికే తాగునీటి పైపులు వేసి ఉన్నాయని తెలిపారు. వీటన్నింటికీ ఉచితంగా తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సెలర్ జంగా హరికృష్ణయాదవ్, శ్రీకాలనీ అధ్యక్షుడు ఉప్పుల రఘుపతి, కాలనీ వాసులు రవికోటి శ్రీధర్ శర్మ, రంగు చంద్రశేఖర్ గౌడ్, చౌడము శ్రీను, కర్నం పీటర్ , శీలబోయిన హరీశ్ , ఎక్కలూరి రామచంద్రుడు, నరహరి కొత్వాలంజోషి, ఒడురు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.






# అయోధ్య రామాలయ శిఖరంపై ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

లక్నో: అయోధ్య శ్రీరామాలయ ప్రధాన శిఖరంపై ఆచారాల ప్రకారం ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం 42 అడుగులున్న ఈ ధ్వజస్తంభాన్ని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఉదయం 6.30 గంటలకు ధ్వజ స్తంభం ప్రతిష్ఠ ప్రారంభమై 8 గంటలకు ముగిసిందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ప్రకటించారు. దీంతో ఆలయ ఎత్తు 161 అడుగులకు చేరుకుంది. వైశాఖ శుక్ల రెండో రోజు, పరశురాముడి జన్మదినం కావడంతో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ ధ్వజస్తంభాన్ని లార్సెన్ అండ్ టూబ్రో, టాటా కన్సల్టెన్సీ నుంచి ఇంజనీర్లు రూపొందించారు. క్రేన్ల సహాయంతో ఆలయపై భాగంలో నెలకొల్పేటప్పుడు నిపుణులంతా ఇక్కడ ఉన్నారు.





# ఒక్కదాన్నే రమ్మన్నారు

జబర్ధస్త్ షోతో పాపులర్ అయిన వారిలో రీతూచౌదరి ఒకరు. ఆమె పలు సీరియల్స్, టీవీ షోస్ కూడా చేసింది. ఇప్పడు యూట్యూబ్ వీడియోలతో పాటు పలు టీవీ షోలలో మాత్రమే సందడి చేస్తుంది. ఇక సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో రచ్చ చేస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఈ క్రమంలో కాస్టింగ్ కౌచ్‌పై కూడా నోరు విప్పింది. తాను పదో తరగతి చదువుతున్నప్పడే అవకాశాల కోసం ట్రై చేసిందట. ఖమ్మంలో ఉండే తాను సీరియల్ ఆడిషన్ కోసం వాళ్ల నాన్నతో కలిసి హైదరాబాద్ వచ్చిందట. అయితే ఆడిషన్ అయ్యాక మేనేజర్ వచ్చి ఒక సీరియల్ యాక్టర్ పేరు చెప్పి అతనితో అలా ఉంటేనే అవకాశం వస్తుందని అన్నాడట. నువ్వు ఎవరిని తీసుకురావొద్దు , ఒక్కదానివే రావాలని చెప్పాడట. నాకు అప్పడు వెలగలేదు. చిన్నపిల్లగా ఉన్నప్పడే నన్ను అలా అడిగారు. సీరియల్ యాక్టర్ అలాంటి వాడా అని షాక్ అయ్యాను. ఇక నా కెరీర్ మొదలయ్యాక ఆ ఫేమస్ సీరియల్ యాక్టర్ తోనే ఓ సీరియల్ లో నటించాను. అప్పడు ఆ యాక్టర్ ని.. ఆ సంఘటన గురించి అడగాలి అని అనుకున్నా కాని అడగలేకపోయాను. ఆ తర్వాత నాకు మళ్లీ అలాంటి సమస్య ఎదురు కాలేదు అని పేర్కొంది రీతూ చౌదరి. ఒకప్పడు ట్రోల్స్, కామెంట్లని చాలా సీరియస్‌గా తీసుకునేదాన్ని. కానీ ఇప్పడు ఏదైనన లైట్ అని తెలిపింది.